సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
4 మార్చి 2025 | మంగళవారం | పేజీలు : 9

## ప్రజా సమస్యల పరిష్కారానికి
# పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి



2లో

## ప్రభుత్వ నిబంధనలు
# పేదలకేనా..?



- పెద్దలు తప్పు చేస్తే శిక్షలుండవ్?, చర్యలుండవా..!
- పేదలపై రెవెన్యూ అధికారుల వైఖరీ స్పష్టం చేయాలి
- పేదలు కొనుగోలు చేసిన ప్లాట్లను అప్పగించాలి
- ఆర్డీవో, కలెక్టర్?, రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు చేస్తం..
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రవీంద్రచారీ

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03) : ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహారించే అధికారులు అందిరిపట్ల ఒకేవిధానంతో పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారీ సూచించారు. పేదలకు, పెద్దలకు వేరువేరుగా రెవెన్యూ నిబంధనలు లేవని అధికారులకు సున్నితంగా హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా హయత్?నగర్? మండల పరిధిలోని ముదిరాజ్? కాలనీలోని మిగతా 2లో

## నవాబుపేట్ కేజీబీవీలో
# విద్యార్థులను కరిచిన ఎలకలు

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేజీబీవీ సిబ్బంది
- కేజీబీవీ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

వికారాబాద్,వేంజర్ న్యూస్(వర్చి 03)ఃగత నెల22,27వ తేదీలో వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో8 మంది విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు కొరకడంతో కాళ్లకు గాయాలు అయ్యాయి. ఆ తర్వాత విద్యార్థులను నవాబ్ పేట్ ప్రభుత్వాసుపత్రిలో రేబీస్ టీకా వేయించి, విషయం బయటకు పొక్కకుండా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు జాగ్రత్తపడ్డారు.వారం రోజుల క్రితం 8వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఉపాధ్యాయులు మిగతా 3లో



ఎలుకలు కరవడంతో విద్యార్థిని కాలికి గాయం.



# ప్రజావాణికి 57 ఫిర్యాదులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03) : కలెక్టరేట్‌లో నిర్వహించిన సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ-34, ఇతర శాఖలు - 23, మొత్తం 57 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 6 వేల బృహత్
# పల్లె ప్రకృతి మొక్కలకు నిప్పు

- పరిశీలించిన ఎంపీడీవో, ఎంపీవో, పిఓ
- వాటిని నీరు పెట్టి రక్షించాలని కార్యదర్శికి ఆదేశించిన ఎంపీడీవో జర్నప్ప

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 03): పెద్దేముల్ మండల గిర్మాపూర్ గ్రామ సమీపంలో పల్లె పకృతి, బృహత్ పకృతి మొక్కలను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించడంతో సోమవారం పెద్దేముల్ ఎంపీడీఓ జర్నప్ప, ఎంపీఓ రతన్‌సింగ్, పీఓ నర్సిములు, ఈసీ కృష్ణతో పాటు సంబందిత సిబ్బంది అక్కడికి వెళ్లి వాటిని పరిశీలించారు. సుమారు 6 వేల మొక్కల వరకు నిప్పు తగిలిందని ఎంపీడీఓ తెలియచేశారు. వెంటనే నీరు పెట్టి రక్షించడం జరుగుతుందని, ఏలాంటి నష్టం జరుగలేదన్నారు. ప్రతి నిత్యం వాటికి నీరు పెట్టి పాడైన మొక్కలను మిగతా 3లో



వన నర్సరీల్లో కాలి పోయిన మొక్కలు.



# పర్యావరణంపై వేటు

- చోద్యం చూస్తున్న అధికారులు
- పగల నరకడం... సాయంత్రం తరలించడం
- బహిరంగంగా తరలిస్తున్న ట్రాక్టర్లు

5లో

## ప్రభుత్వ నిబంధనలు పేదలకేనా..?

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్? భూములను సీపీఐ పార్టీ ఎల్బీనగర్? కన్వీనర్? సామిడి శేఖర్? రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారీలు కలిసి సోమవారం పర్యటించారు. అనంతరం రవీంద్రచారీ మాట్లాడుతూ... హయత్?నగర్? ఆన్మగల్? రెవెన్యూ పరిధిలోని 255 సర్వే నెంబర్లో 75 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకునేందుకు పేదలకు అసైన్డ్? చేసిందన్నారు. ఈ అసైన్డ్? భూమిని రైతులు ఆర్థిక అవసరాల కోసం పేద, మధ్య తరగతి కుటుంబాలకు 40 గజాల నుంచి 70 గజాల వరకు విక్రయాలు జరిపినట్లు తెలిపారు. ఆ పేదలకు విక్రయించిన భూమిలోకి వాళ్లను వెళ్లనివ్వకపోవడం దారుణమాన్నారు. గతంలో హెచ్?ఎండీఏకి ఈ ప్రభుత్వ భూమిని అభివృద్ధి కోసం అప్పగించాలని స్థానిక నియోజకవర్గ ప్రజాప్రతినిధి రైతులతో చేతుల కలిపినట్లు కొనుగోలుదారులు వివరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో కొనుగోలు చేసిన పేదలను పోజిషన్?లోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారు... అదే సర్వే నెంబర్?లో మరోవైపు పెద్దలు కబ్జాలు చేసుకోని ఇండ్లు నిర్మిస్తే మౌనంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. పేదలకు, పెద్దలకు రెవెన్యూ చట్టం ఒకవిధంగానే పని చేయాలని ఘాటుగా హెచ్చరించారు. హెచ్?ఎండీఏకి అప్పగించిన భూమిని క్యాన్సల్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటికైన కాయకష్టం చేసి కోనుగోలు చేసిన పేదలకు ప్లాట్లు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారుల వ్యవహారంలో తీరు మారకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ భూ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన అధికారులను సైతం వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. సుమారుగా 200 మంది పేదలు అసైన్డ్?దారుల వద్ద కొనుగోలు చేశారని, వాళ్లను ఇబ్బంది పెట్టడం సరియైన విధానం కాదని తెలిపారు. ఇదే 255 సర్వే నెంబర్?లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో వివరించాలని కోరారు. పేదల పక్షపాతిగానే భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సీపీఐ పార్టీ ఎల్బీనగర్? నియోజకవర్గం కన్వీనర్? సామీడి శేఖర్? రెడ్డి అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. అన్యాక్రంతమైతున్న వేల ఎకరాల భూమిని కాపాడటంలో రెవెన్యూ అధికారులు శ్రద్ధ వహించారు. కానీ పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవనం సాగించేందుకు ప్రభుత్వ భూమిలో గూడు నిర్మించుకుంటే రెవెన్యూ చట్టాలు గుర్తుకు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని వ్యాపారులకు అప్పగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్? చేశారు. కేవలం సాధారణ ప్రజలపై అధికారులు ప్రతాపం చూపించడం సరియైన పద్దతి కాదని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్? నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతారాజు నర్సింహ్మా, హయత్?నగర్? మండల కార్యదర్శి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం....

### ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి...



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 3)..... గ్రంథాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లిలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రంథాలయ ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. శంకరపల్లిలోని గ్రంథాలయ భవనం నిర్మాణం చేసి చాలా రోజులు కావడంతో కొత్త భవన నిర్మాణం, మరియు గ్రంథాలయ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి

- కొత్తూరు మున్సిపాలిటీలో మిషన్ భగీరథ విద్యుత్ సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి
- శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు
- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సత్వర చర్యల చేపట్టాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్, మేజర్న్యూస్ (మార్చి 03): ప్రజాసమస్యల పరిష్కారానికై అపరిష్కృతంగా వున్న పనులను సత్వరమే పూర్తిచేయాలని షాద్నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సార్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలో పెండింగ్లో ఉన్న మిషన్భగీరథ నీటి పైప్లైన్ పనులను సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తమ తమ కాలనీల్లో పెండింగ్లో ఉన్న భగీరథ పైన్లైన్ వల్ల ఇబ్బందులు పడుతున్నామని వివిధ కాలనీల ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన సంబంధిత కాంట్రాక్టర్పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇన్ని నెలలుగా పైప్లైన్ పనులు ఎందుకు పూర్తిచేయలేదని నిలదీశారు. వెంటనే పైప్లైన్ పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం తిమ్మాపూర్ లో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్థంభాలను ఆయన పరిశీలించి శిథిలావస్థకు చేరిన స్థంబాలను వెంటనే మార్చి నూతన స్థంభాలు ఏర్పాటుచేయాలని ఏఇని ఆదేశించారు. ప్రజల ఇబ్బందుల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులు, ఉద్యోగుల పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, 6వ వార్డు కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, చిల్కమరి నర్సింహ్మా, మాజీ సర్పంచ్ జగన్, తాజా మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లి కుమారస్వామి గౌడ్,, షాద్నగర్ నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్, ,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వన్నాడ శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, నాయకులు తేజ, జగన్గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు టిఆర్ఎస్ పార్టీనే విశ్వసిస్తున్నారు

### టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి

గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 03): ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే విశ్వసిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కార్తీక్రెడ్డి అన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు చేరారు. కార్పోరేషన్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్రెడ్డిల సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ సుధాకర్గౌడ్, హరికృష్ణగౌడ్, ఉదయ్గౌడ్, అనురాధ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్రెడి మాట్లాడుతూ.. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కార్తీక్రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్ ఆదర్శంగా నిలిపితే కాంగ్రెస్ సంక్షోభంలోకి నెట్టిందని, ఏడాది కాలంగా ఏమి చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల్లో చైతన్యం ప్రారంభమైందని అన్నారు. కాంగ్రెస్ను కట్టగట్టి ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్రెడ్డి, బీజేఎంసీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, రవికుమార్, శాంతినాయక్, ఇస్మాయిల్, కీర్తికాంత్, మహేష్, జ్యోతి, మల్లీశ్వరి, వినోద్, మాలిక్, మహేష్, మహేందర్, బాబురావు, శ్వేత,స్వరూప, భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## శంకర్పల్లిలో కేసీఎం కన్వెన్షన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి..



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 3).....

శంకర్పల్లి ప్రాంతం రోజురోజుకు అభివృద్ధి చెందడం సంతోషకరమని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీ విశ్వే శ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున శంకర పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా నిర్మించిన కేసీఎం కన్వెన్షన్ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంక రపల్లి హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందుతుందని, కన్వెన్షన్లు నిర్మించడం ద్వారా కొందరికి ఉపాధితో పాటు, శుభకార్యాలు చేసుకోవడానికి నగరానికి వెళ్లకుండా సౌకర్యంగా ఉంటుందని అన్నారు. అనంతరం కెసిఎం కన్వెన్షన్ యజమాని చంద్రమోహన్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, నాయకులు ప్రవీణ్ కుమార్, ప్రకాష్ గుప్తా, గోపాల్ రెడ్డి, వాసుదేవ్, బాలకృష్ణ, రాములు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రాఘవేం దర్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



## గ్రీన్ ఫీల్డ్ రేడియేల్ రోడ్ భూ నిర్వాసిత రైతుల నుండి దరకాస్తుల స్వీకరణ



రైతుల నుండి దరకాస్తులు తీసుకుంటున్న తహసీల్దార్ ముంతాజ్

కడ్తాల్, మేజర్న్యూస్ (మార్చి 03): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ రేడియేల్ రోడ్కు కడ్తాల్ మండలం మద్రిపల్లి, ముద్విన్, ఎక్వాయిపల్లి గ్రామాల పరిధిలో భూములు కోల్పోతున్న రైతుల నుండి సోమవారం అధికారులు దరకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా భూములు కోల్పొతున్న రైతులతో మండల తహసీల్దార్ ముంతాజ్, రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించి అభ్యంతరాలు, సలహాలు, సూచనలను దరకాస్తుల రూపంలో తీసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ముంతాజ్ మాట్లాడుతూ ప్రభత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే రేడియేల్ రోడ్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, నాయకులతో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, మండల గిర్ధవరు రాజురెడ్డి, భూసేకరణ కార్యాలయ సిబ్బంది సురేష్, బుచ్చయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ కేజీబీవీలో విద్యార్థులను కరిచిన ఎలకలు



మొదటిపేజీ తరువాయి...
ఇంటికి పంపించారు.విధ్యార్థిని ఇంటికి పంపడంతో ఎలుకలు కరిచిన విషయం బయటకు వచ్చింది.విద్యార్థి ని తల్లిదండ్రులు మా కూతురికి చికిత్స అందించి తిరిగి పాఠశాలకు తీసుకువచ్చి ఎలుకలు కరిస్తే చికిత్స కూడా చేయించారా ? అంటూ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటన ఆలస్యంగా బయటికి రావడంతో తహసీల్దార్ జయరాం,ఎంపీడీఓ అనురాధ,ఎంఈఓ రెహమాన్,వైద్యాధికారి రోహిత్ అప్రమత్తమై కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి, పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఇలాంటి సంఘటన మరోసారి పునరావృత్తం కాకుండా చూసుకోవాలని ఎస్ఓ శ్రీలత సూచించారు.పాఠశాల ఆవరణలో చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని,ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు.

## మార్చి 31లోగా ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లించి 25 శాతం రాయితీ పొందాలి



పోచారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న కమిషనర్ వీరారెడ్డి, మేనేజర్ నిర్మల.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 03) : ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఎల్ఆర్ఎస్ పై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో రూ. 1వెయ్యి చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీ పొందాలని, ఈ చక్కటి అవకాశం 2025 మార్చి 31 వరకు ఉంటున్నందున వినియోగించుకో వాలని ఆయన కోరారు. అదేవిధంగా ఆగస్టు 2020కి ముందు అనుమతి లేని లే ఆవుట్లలో 10 శాతం రిజిస్ట్రేషన్ అయ్యి మిగతా కానీ వాటిని కూడా సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడ చెల్లించి ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీ పొందగలరని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మార్చి 31 లోగా వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారికి మాత్రమే 25 శాతం రాయితీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. పోచారం మున్సిపల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు విలీన గ్రామాలతో కలిపి 17వేల 10 అప్లికేషన్స్ వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నిర్మల, మున్సిపల్ సిబ్బంది కిరణ్, సాయి రాజ్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది తదితరులు.

### పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని

# కీసర పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం



కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 3): ఆదివారం ఉదయం ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కీసర పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. నెల రోజుల పాటు జరిగే ఈ పవిత్ర మాసాన్ని శాంతియుతంగా జరుపుకోవడంపై ఈ సమావేశంలో సమగ్ర చర్చ జరిగింది. సమావేశానికి సీఐ కస్పరాజు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, అడ్మిన్ ఎస్సై నాగరాజు, ఎస్సైలు లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. కమ్యూనిటీ ప్రతినిధులు, మతపెద్దలు, స్థానిక నాయకులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**శాంతి, భద్రతపై సమీక్ష**

సమావేశంలో రంజాన్ నెలలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశు ద్ధ్యం, మసీదుల వద్ద ఏర్పాట్లు వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను జరుపుకునేలా పోలీసులు అన్ని రకాల ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులువెల్లడించారు.

**పోలీసుల నుంచి సూచనలు, కమ్యూనిటీ హామీ**

ఈ సందర్భంగా పోలీసు అధికారులు, కమ్యూనిటీ ప్రతినిధులకు పలు సూచనలు అందించారు. ప్రజలంతా ఒకరితో ఒకరు సహకరించి సామరస్య వాతావరణాన్ని పరిరక్షించాలని, ఎలాంటి అపోహలు, సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కమ్యూనిటీ ప్రతినిధులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# టీచర్ల వేదింపులతో విద్యార్థిని ఆత్మహత్యయత్నం

- హాస్టల్ మొదటి అంతస్తు నుండి దూకిన విద్యార్థి తబిత
- కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



విద్యార్థిని తబిత

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 03)ః తన తోటి విద్యా ర్థుల ముందు విద్యాబుద్ధ లు చెప్పాల్సిన టీచర్లే అవమానించ డంతో ఓ విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ మొదటి అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యా యత్నం చేసుకున్న సంఘటన కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్‌లో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం, కొత్లాపూర్ గ్రామానికి చెందిన ముక్కగల్ల తబితా (15) జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్తగడి హాస్టల్లో 10వ తరగతి చదువుతుంది. ఈ అమ్మాయిని బ్యాడ్ క్యారెక్టర్ అంటూ విద్యాబుద్ధులు చెప్పాల్సిన టీచర్లే తన తోటి విద్యార్థుల ముందు అవమానించడం జరిగిందని, ముఖ్యంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అయిన స్రవంతి టీచర్ ఘోరంగా అవమానించిందని విద్యార్థిని ఆమె తల్లిదండ్రులను కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన గత ఫిబ్రవరి నెల 24 తారీఖు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ... వైస్ ప్రిన్సిపల్ స్రవంతి టీచర్ తనను బ్యాడ్ అమ్మాయి అంటూ అవమానించేదని కన్నీళ్లు పెట్టుకుంది. ఆమె పెట్టే మెంటల్ టార్చర్ భరించలేక ఆత్మహత్య చేసుకోవా లని నిర్ణయించుకొని గత ఫిబ్రవరి నెల 24వ తారీఖున హాస్టల్ బిల్డింగ్ మొదటి అంతస్తు పైనుంచి దూకడం జరిగిందని తెలిపింది. అయితే వీరికి ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు మద్దతుగా నిలిచి ధర్నా చేశారు.

**ఈ సంఘటనపై ఆరా తీసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

ఈ సంఘటనపై విద్యార్థిని తబితాతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా ఫోన్లో మాట్లాడారు. తనకు అండగా ఉంటానని, ప్రభుత్వం తరపున ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని భరోసా ఇచ్చారు.




### అక్రమంగా గంజాయి తరలిస్తున్న

# ఇద్దరు వ్యక్తులు అరెస్టు

- 9కిలోల గంజాయి, కారు, బైక్ స్వాదీనం...

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 3)ః అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాలు ప్రకారం.... ఆదివారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న ఎస్సై శిరీష, సిబ్బంది మండల పరిధిలోని కేసారం సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద వ్యాగనార్ కారు, ద్విచక్ర వాహనంతో పాటు నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండటం గమనించారు. పోలీసులు వారి దగ్గరికి వెళ్లడంతో పారిపోయేందుకు ప్రయత్నించగా ఇద్దరిని పట్టుకోగా మరో ఇద్దరు పరారయ్యాడు. వారి వద్ద ఉన్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా 9కిలోల గంజాయి పట్టుబడింది. కారు, ద్విచ్రక వాహనాన్ని స్వాదీనం చేసుకుని ఇద్దరిని రిమాండ్ తరలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన గోబర్ వెంకట్ చైతన్య సూర్యపేట జిల్లా ఇందిరమ్మ కాలనీకి చెందిన కూరెళ్ల సాయి అరుణ్ పట్టుబడగా షేక్ అబ్బాస్, గణేష్‌లు పరారయ్యారు. మియాపూర్‌కు చెందిన శ్రీకాంత్ వద్ద గంజాయి తీసుకున్నట్లు విచారణలో తెలిందని సీఐ తెలిపారు.

## 6 వేల బృహత్ పల్లె ప్రకృతి మొక్కలకు నిప్పు



కంపోస్టు షెడ్‌ను పరిశీలిస్తున్న మండల అధికారులు.

మొదటిపేజీ తరువాయి... రక్షించేల చర్యలు తీసుకోవాలని గిర్మాపూర్ గ్రామ పంచాయతి కార్యదర్శికి ఆదేశించినట్లు అధికారులు తెలియచేశారు. అదేవిదంగా తెలంగాణ క్రీడా ప్రాంగణం,కంపోస్టు షెడ్‌లను పరిశీలించడం జరిగిందన్నారు. కంపోస్టు షెడ్‌లో తడి చెత్త - పోడి చెత్త లేక పోవడంతో గ్రామంలో ఉన్న చెత్తను ఎక్కడ వేస్తున్నారని పంచాయతి కార్యదర్శి చంద్రప్ప ప్రశ్నించారు. గ్రామంలో సేకరించిన చెత్త ను కంపోస్టు షెడ్‌లో వేసేల చర్యలు తీసుకోవాలన్నారు. బృహత్ పల్లె పకృతి వనంలో 75శాతం, పల్లె పకృతి వనంలో 50శాతం మొక్కలకు శేగ తగిలిందని అధికారులు తెలియచేశారు. వేసవి కాలం ఉన్నందున ప్రతి గ్రామ పంచాయతిలో ఇలాంటి సంఘటనలు జరుగకుండా అందరికి జాగ్రతగా ఉండాలని ఆదేశించడం జరిగిందన్నారు.



పెద్దేముల్ మండల గిర్మాపూర్ గ్రామంలో పాడైన పల్లె పకృతి మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు.

## యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పుర్ర పెంటయ్య యాదవ్



నియామక పత్రం అందుకుంటున్న పుర్ర పెంటయ్య యాదవ్

బొంరాస్‌పేట్, మార్చి 3 (మేజర్‌న్యూస్): యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా దుద్యాల మండల పరిధిలోని పోలెపల్లి గ్రామానికి చెందిన పుర్ర పెంటయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు నివాసంలో జిల్లా అధ్యక్షుడిగా పుర్ర పెంటయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్ జంగయ్య యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, వీరేందర్ యాదవ్, అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి..



మృతుడు జంగయ్య ఇన్‌సెట్లో (ఫైల్)

## భార్య పరిస్థితి విషమం

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 03) : సాగర్ రహదారిపై సోమవారం కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం యరగండ్ల పల్లి గ్రామానికి చెందిన మైలారం జంగయ్య (27), భార్య పార్వతమ్మ, కూతురుతో కలిసి ఇబ్రహీంపట్నం వైపు వెళ్తుండగా ఆగపల్లి సమీపంలో ఉన్న జేబీ వెంచర్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడపడంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం నడుపుతున్న జంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు, భార్య పార్వతమ్మ, కూతరు అశ్వితకు తీవ్ర గాయాలు కావడంతో నగరంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌కు తరలించారు. భార్య పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్‌ని సద్వినియోగం చేసుకోండి

● 25% రాయితీనీ పొందండి



: మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 03): అనధికారిక లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకుంటే, ఎల్ఆర్ఎస్ ఫీజులో 25% రాయితీ పొందే అవకాశాన్ని జల్ పల్లి పురపాలిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ఓ ప్రకటనలో తెలిపారు. 2020వ సంవత్సరములో వెయ్యి రూపాయలు రుసుము చెల్లించి, ఎల్ఆర్ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులు, అలాగే అనుమతి లేని లే ఔట్లలో గల ఖాళీ ప్లాట్లను రెగ్యులర్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందన్నారు. అనుమతి లేని లే ఔట్లలో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయ్యి, మిగతా కానీ వాటిని కూడా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈనెల 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25% రాయితీ లభిస్తుందని, ఈ అవకాశాన్ని జల్ పల్లి మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

● తాజా మాజీ సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి



ట్రోపిని అందుకున్న క్రీడాకారులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 03): క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తాజా మాజీ సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో నిర్వహించిన టీపీఎల్ క్రికెట్ లీగ్ సీజన్-10 ముగింపు కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్, నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొని విజయం సాధించిన జట్లకు బహుమతులను నాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక దారుద్యంతో పాటు, మానసిక దృఢత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదరబావంతో కలిసిమెలసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. విజేతగా నిలిచిన రాయల్ చాలెంజ్ జట్టుకు వట్నాల శేఖర్ గౌడ్ 41 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన డక్కన్ చార్జెస్ జట్టుకు నర్సింహ 30 వేల రూపాయలు, మూడవ స్థానంలో నిలిచిన ఆర్‌సీబీ జట్టుకు ఏ.రమేష్ 15 వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఆటలో పాల్గొన్న జట్లకు గోపాల్‌రెడ్డి 5 వేల చొప్పున అందించారు. ఈసందర్భంగా లీగ్‌కు సహకరించిన దాతలకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోమంద యాదగిరి, ఎస్.పవన్, పున్న జ్ఞానేశ్వర్, దొడ్డే బీమయ్య, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మామిడి సీజన్‌లో క్రయ విక్రయాలు సజావుగా సాగేలా చర్యలు

● రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం ● వర్తకులు, వివిద విభాగాల అధిపతుల ప్రత్యేక సమావేశంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి





మార్కెట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : మామిడి సీజన్‌లో క్రయ విక్రయాల సందర్భంగా రైతులు, వర్తకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం వర్తకులు, వివిద విభాగాల అధిపతులతో మామిడి సీజన్ సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. వర్తకులు మాట్లాడుతూ మామిడి సీజన్‌లో చాలా సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని పేర్కొన్నారు. షెడ్ల వద్ద వాటర్, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. మామిడి లోడ్‌తో వచ్చే వాహనాలు మార్కెట్‌లోకి సులువుగా వచ్చి వెళ్లేలా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కొహెడలో ఆసియాలోనే అతి పెద్ద పండ్ల మార్కెట్ నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. 176 ఎకరాల్లో సకల హంగులతో అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. అందుకు కావాల్సిన



సమావేశానికి హాజరైన వర్తకులు

అన్ని ఏర్పాట్లు పూర్తి కావచ్చాయన్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన కాబోతుందన్నారు. ప్రతి సంవత్సరం అతి పెద్ద సీజన్ అయిన మామిడి సీజన్‌లో అటు రైతులకు, ఇటు వర్తకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. మార్కెట్ లోపలికి వచ్చే మార్గం, బయటికి వెళ్లే మార్గాలకు వేరు వేరుగా ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. మార్కెట్ సమీపంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. పాలకవర్గం ఎల్లప్పుడు రైతులు, వర్తకులకు అండగా ఉంటుందన్నారు. అధిక కమీషన్ల వసూళ్లు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ మామిడి సీజన్ సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటా మన్నారు. తెలంగాణ మార్కెటింగ్ శాఖ సూచించిన కార్బోహైడ్రెడ్స్ మాత్రమే పండ్లకు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ అంజిరెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్‌ఫెక్టర్ జీ.గట్టుమల్లు, హయత్‌నగర్ ఫైర్ స్టేషన్ ఇన్స్‌ఫెక్టర్ యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భాస్కరాచారి, మార్కెట్ కమిటీ క్యాదర్శి ఎల్.శ్రీనివాస్, డైరెక్టర్లు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేష్, వర్తకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న రైతులకు అండగా నిలుస్తా...

● ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



మరమ్మతు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న టాస్క్ సీఓఓ.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 03) ఆపదలో ఉన్న రైతులకు అండగా నిలుస్తానని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో 25 మంది రైతులు గత కొన్ని రోజులుగా ట్రాన్స్ ఫార్మర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ వేసిన పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయన్న విషయం తెలుసుకున్న ఆయన సోమవారం రైతుల పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు తమ గోడును ఆయనకు వినిపించారు. అందుకు స్పందించిన ఆయన ట్రాన్స్ ఫా ర్మర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల పరిష్కారానికి 46 వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తాను రైతు బిడ్డ నేనని, రైతుల కష్టాలు తెలిసిన వాడినని, అన్నదాతలకు ఏ ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. సహాయం అందజేసిన ఆయనకు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు ఖాదర్, దుడ్డు కృష్ణ, చెన్నయ్య, కొండల్, చంద్రయ్య, అల్లాజీ, జంగయ్య, అంజయ్య, ఈదన్న, పర్వతాలు, మల్లేష్, రమేష్, జంగయ్య, వెంకటయ్య, కావాలి రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి బాల్యంలోనే ఒక లక్ష్యం పెట్టుకొని ఉన్నత స్థానాలకి ఎదిగేలా కృషిచేయాలి

మోటివేషనల్ ప్రోగ్రామ్



విద్యార్థులకు పరిక్షలపై అవగాహన కల్పిస్తున్న మోటివేషనల్ ట్రైనర్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి3): తుమ్మలూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి బృందం, గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి యాదగిరి ఆధ్వర్యంలో ప్రముఖ ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు జెసిఎల్ లోకల్ ప్రెసిడెంట్ ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ లింగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తూ, అనుకున్న మార్కులు సాదించాలన్నారు. పదవతరగతి విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాయాలన్నారు. ఉన్నత లక్ష్యాలని పెట్టుకొని, పట్టుదలతో ముందుకు వెళ్తే జీవితంలో అనుకున్నది సాధించోచ్చానరు. విద్యతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి తమ గురువులు, తల్లితండ్రులు చెప్పిన మాటలు వింటూ మంచి క్రమశిక్షణతో మెలగాలన్నారు. పూర్వ విద్యార్థి, ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు అయినటువంటి యాదగిరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏకగ్రాతతో చదువుతూ మన తల్లితండ్రుల ఆశయాలని నెరవేర్చాలన్నారు. విద్యార్థుల మొదటి అడుగు పాఠశాలలో ప్రారంభం అవుతుందని, కాబట్టి విద్యార్థులు చదువుని నిర్లక్ష్యం చేయకుండా అనుకున్న నిర్దేశాలని చేరుకోవాలన్నారు. మన తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని, అలాగే మంచి నైపుణ్యమైన ఉపాధ్యాయులు ద్వారా విద్యని అందిస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అవకాశాలని ఉపయోగించుకొని మంచి మార్కులు సాధిస్తూ మన పాఠశాలని మండలంలోనే ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దేల ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఇంపాక్ట్ ట్రైనర్స్ మాధవరెడ్డి, యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై వేటు....

- చోద్యం చూస్తున్న అధికారులు
- పగల నరకడం... సాయంత్రం తరలించడం
- బహిరంగంగా తరలిస్తున్న ట్రాక్టర్లు



పెద్దేముల్ మండలంలో నరికి వేస్తున్న చెట్టు.

ఇటుక బట్టీల వద్ద నిల్వ చేసిన కలప(ఫైల్ ఫోటో).



**పెద్దేముల్, మేజర్‌న్యూస్ (మార్చి 03):** ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడండి... చెట్లను పెంచండి ... పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటు ప్రకటనలు చేస్తున్న కాగిదాలకే పరిమితమవుతున్నాయి అటవి, రెవెన్యూ శాఖల అధికారుల పట్టింపు లేని తనంతో కలప అక్రమంగా తరలి పోతుంది. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు యధేక్ష్యంగా చెట్లను నరికి సోమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయం అటవి, రెవెన్యూ శాఖల అధికారులకు తెలసిన, పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. కొంత మంది దళారులు రెవెన్యూ శాఖల అనుమతి లేకుండా ఇష్టాను సారంగా చెట్లను నరకివేస్తున్నారు. తాండూరు, పెద్దేముల్, ధారూర్ ప్రాంతాలకు కట్టెలను తరలిస్తున్నారు. మరి కొంత మంది ఇటుక, సుద్ద పరిశ్రమలకు తరలిస్తున్నారు. ప్రభుత్వం ఏటా హరితహరం పేరుతో కోట్ల రుపాయలు ఖర్చు పెట్టి మొక్కలు పెట్టిన లాభం లేదని తెలస్తుంది.

**★ లక్ష్యం ఒకటి... చేస్తున్నది మరోకటి...**

రాష్ట్ర ప్రభుత్వం అటవి శాతన్ని రెట్టింపు చేసే ఉద్దేశంతో ప్రతి ఏటా లక్షల రుపాయలు ఖర్చు పెట్టి మొక్కలు నాటుతుంది. వాటి బాగోగులకు అయ్యో ఖుర్చులను భరిస్తుంది. కాని ఈ పథకం మండలంలో నీరు గారి పోతుందని మండలంలో పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ఏటా మొక్కలు నాటుతున్న కనీసం అందుల్లో 50శాతం మొక్కలు కూడ కనబడటం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. కాని లెక్కలకు మాత్రం లక్షల మొక్కలు నాటామని కాగిదాలు లెక్కలు చుయిస్తున్నాయి. కొంత మంది చెట్లు పెద్ద కాక ముందే, మరి కొంత మంది మిషన్‌లతో కోతలు కోసి ట్రాక్టర్, లారీల ద్వార తరలిస్తున్నారు. ప్రతి ఏటా అటవి శాఖ అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. పెద్దేముల్ మండలంలో ఇంతకు అటవి శాఖ అధికారులు ఎవరు ... వారు ఎక్కడ ఉంటారు... తెలియని పరిస్థితి ఉందని తట్టెపల్లి, అడ్కిచెర్ల, పెద్దేముల్, నాగులపల్లి, రుద్రారంతో పాటు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం మొక్కలు పెంచి అటవి శాతాన్ని పెంచినట్లు అయితే వర్షాలతో పాటు స్వచ్ఛమైన గాలి వస్తుందని అంటున్నారు. అంతేగాకుండా ఏటా ప్రభుత్వం పరిహరం పేరుతో లక్షల రుపాయలు ఖర్చు పెట్టి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తుంది. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, కందనెల్లి, పెద్దేముల్, రుద్రారం, నాగులపల్లి, మారేపల్లితో పాటు పలు గ్రామాలల్లో చెట్లను నరికి కోటపల్లి, బంట్వారం, పెద్దేముల్, తాండూరు, ధారూర్ మండలాల్లో ఉన్న కలప మిషన్ల వద్దకు తరలించి, అక్కడి నుండి ఇటుక బట్టీలు, సుద్ద ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కందనెల్లి తండా శివారుల్లో ఉన్న ఇటుక బట్టిలకు కూడ పెద్ద ఎత్తున కలపను తరలిస్తు దళారులు సోమ్ము చేసుకుంటున్నారు. అంతేగాకుండా విలువైన టేకు కలప కూడ అనుమతి లేకుండా మండలంలో బహిరంగంగా మిషన్‌లల్లో కోతలు చేసి బహిరంగంగా విక్రయాలు చేస్తున్నారు.

అటవి, రెవెన్యూ శాఖల అధికారులు పత్రికల్లో వార్తలు వచ్చిన సమయంలో తప్ప మిగిత సమయంలో అసలుకే పట్టించుకోవడం లేదన్న ఆనోపనలు వస్తున్నాయి. చెట్ల నరికి వేతలకు అనుమతులు ఉన్నాయని అడగితే నోరు విప్పడం లేదు. పంట పోలలంలో ఉన్న చెట్లను నరికి వేయాలంటే ముందుగా రెవెర్యూ కార్యాలయంలో దరఖాస్తు పెడితే, తరువాత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వచ్చి ఇది పండ్ల చెట్టా, లేక పనికి రాని చెట్లా చూసి పంచనామ చేసిన తరువాత అనుమతి ఇస్తారు. అప్పుడు చెట్లను నరుక వలసి వస్తుంది. కాని పెద్దేముల్ మండలంలో అనుమతి లేకుండా ఇష్టం వచ్చినట్లు చెట్లను నరకి వేస్తున్నారు.

**చెట్లను కాపాడండి**
**: శ్రావన్‌కుమార్, మాజీ సర్పంచ్, మంబాపూర్**



ప్రభుత్వం హరిత హరంతో లక్షల రుపాయిలు ఖర్చుపెట్టి నాటుతున్న ప్రతి మొక్కను కాపాడాలి. అప్పుడే పెట్టిన చెట్టుకు న్యాయం జరుగుతుంది. రైతులకు సరైన అవగాహణ లేక పోవడంతో దళారులు, వ్యాపారస్తుల మాటలు విని చెట్లను నరికి వేస్తున్నారు. రైతులకు చెట్ల ప్రాముఖ్యతపై అవగాహణ చేయాలి. అవసరం అయితే గ్రామాలల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి అవగాహణ చెపట్టాలి. అప్పుడే హరితహరంలో నాటిన చెట్టుకు రక్షణ కలుగుతుంది. లేదా కలప తరలిపోతుంది.

**చట్టం అమలయ్యోల చుడాలి**
**: బంద్యప్ప రైతు – ఇందూరు**



మండలంలో ఇటుక బట్టీలు, సుద్ద పరిశ్రమలు అధికంగా ఉండటంతో కలపకు భలే డిమాండ్ పలుకుతుంది. దీంతో దళారులు విలువైన చెట్లను నరికి సోమ్ము చేసు కుంటున్నారు. రెవెన్యూ, అటవి శాఖల అదికారులు వాల్టా చట్టంను పకబ్బందిగా అమ లయ్యోల చుడాలి. అప్పుడే చట్టంకు న్యాయం జరుగుతుంది. కలప తరలించిన సమమంలో అటవి శాఖ అధికారులు నామ మాత్రంగా తనికీలు చేయడంతో దళారులకు భయం లేకుండా పోతుంది. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ద చేయించాలి.

# దివ్యాంగులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు

- జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...
- అసి స్టెంట్ ట్రైని కలెక్టర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి ఉమా హారతి



వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 03): మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (ఎఎల్ఐఎంసిఓ) ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములకై మొదటిరోజు ఎంపిక శిబిరం స్థానిక ధర్మవిద్యాలయం స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ మొదటిరోజు శిక్షణ శిబిరానికి అసి స్టెంట్ ట్రైని కలెక్టర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి ఉమా హారతి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ....వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరానికి వచ్చే ప్రతి ఒక్క దివ్యాంగులు ,సదరం సర్టిఫికెట్, బీపీఎల్ రేషన్ కార్డ్, యుడిఐడి కార్డు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. భారత ప్రభుత్వ ఏడీఐపీ పథకం కింద గుర్తించబడిన, అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు అయిన బ్యాటరీ వీల్ చైర్స్, మోటరైజ్డ్ ట్రై సైకిల్స్, హ్యాండ్ ప్రొఫైల్డ్ ,ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను ఈ శిబిరంలో ఎంపికైన దివ్యాంగులకు అందివ్వడం జరుగుతుందని,పై సహాయక ఉపకరణాలు పొందుటకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. మొదటిరోజు ఎంపిక శిబిరానికి 108 మంది దివ్యాంగులు వివిధ సహాయ ఉపకరణాల కోసమై అప్లై చేసుకోవడం జరిగిందని,సోమవారం హాజరు కాని దివ్యాంగులకు ఇంకా రెండు రోజులు తేదీ 4.03.2025 మరియు 05.03.2025 ఇదే ధర్మ విద్యాలయం స్కూల్‌లో ఎంపిక శిబిరం ఉంటుంది కావున ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, జహీరుద్దీన్, రాములు, అలిమ్కో ప్రతినిధులు, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి దీవెనలతో ప్రజలందరూ

# సుఖ సంతోషాలతో ఉండాలి

- ఎంపీ ఈటల రాజేందర్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 03): శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేటలో సోమవారం జరిగిన శ్రీ శ్రీ శ్రీ మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మల్లన్న దీవెనలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ చల్లగా ఉండాలని స్వామివారిని ప్రార్థించానని తెలిపారు. ఈ మహోత్సవంలో బీజేపీ జిల్లా నాయకులు విలాసాగరం సుదర్శన్, దొడ్ల మల్లికార్జున్, మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, బీజేపీ నేతలు, కార్యకర్తలు, యాదవ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- ప్రజావాణికి 133 ఫిర్యాదులు

ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 03): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 133 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ఆన్‌లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం...

- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వెంకట్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 03): నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వెంకట్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘణపూర్ గ్రామానికి చెందిన దయాల సత్యమ్మ అకాలమరణం చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ. 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద కుటుంబాలను ఆపత్కాలంలో ఆదుకుంటామని చెప్పారు. ఆయన వెంట మేకల హన్మంతు, చీపిరి రాములు, బిజ్జారం రాములు, వార్ల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంపీ శివసాయినగర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శివసాయినగర్, పరిసర కాలనీలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ అధ్యక్షులు రంగస్వామి, రమణారెడ్డి, రామారావు, శివశంకర్, మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్‌లు అన్నారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కే.అశోక్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి జీఎం మహేందర్ నాయక్‌కు తక్షణమే ఫోన్ చేసి అందించాలని ఆదేశించారని వివరించారు.

## భక్తిభావాలతోనే సమాజంలో శాంతి

● బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ

కొత్తూర్, మేజర్‌న్యూస్ (మార్చి 03): భక్తిభావాలు, దైవచింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని కొత్తూర్ మండల బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఆధ్యాత్మికత, భక్తిభావాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన కోరారు. కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి గ్రామంలో నూతనంగా చేపడుతున్న బీరప్ప దేవాలయ నిర్మాణానికి సోమవారం ఆయన 51వేల రూపాయల విరాళంను ఆలయక మిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్పస్వామి ఆలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం లభించడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుఖిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. బీరప్ప దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు విరాళాలు అందజేసి ఆయన అనుగ్రహానికి పాత్రులు కావాలని ఎమ్మె సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

● మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చి 03):రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి ఎర్రకుంట, ఉమర్ ఫారూకి మసీదు సమీపంలో డ్రైనేజీ సమస్య తీవ్రతను స్థానికుల ద్వారా ఫిర్యాదులు అందడంతో సోమవారం మున్సిపల్ కమిషనర్ సందర్శించి డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చేపట్టారు. స్థానికంగా ఉన్న మంది హోటల్ నిర్వాహకులే కారణమని తెలుసుకొని, హోటల్ నుండి డ్రైనేజీ నీరు వీధిలోకి రాకుండా చర్యలు చేపట్టాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. అలా కాని పక్షంలో నోటీసులు అందజేసి, హోటల్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు హస్సన్ షా, ఎంఏ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించాలి

● మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలి ● సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు



లోయపల్లిలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శిస్తున్న సీపీఎం నాయకులు

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 03) : మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించి, మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. మండలంలోనే లోయపల్లి రెండో అతిపెద్ద గ్రామం కావడంతో గ్రామంలో ప్రభుత్వ హస్పిటల్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఇబ్రహీంపట్నం లేదా నగరంలోని ప్రైవేట్ హస్పిటల్ వెళ్లి వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వానికి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, లేని యెడల సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్, గ్రామ కార్యదర్శి ఊరుపక్క లింగం, శాఖ కార్యదర్శి కిరణ్, నాయకులు వెంకటయ్య, యాదయ్య, జనార్దన్, శేఖర్, శ్రీకాంత్, జంగయ్య, గణేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# 5నుండి 14వరకు ఉపాధిహామి సామాజిక తనిఖీ గ్రామసభలు

● ఈనెల 15న మండల పరిషత్ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక ● వివరాలు వెల్లడించిన ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ ఏపిఓ నర్సింగ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 03): మాడ్గుల మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈనెల 5 నుండి 14వరకు సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ మాడ్గుల ఏపిఓ నర్సింగ్ తెలిపారు. నాలుగు విడతలుగా నిర్వహించే గ్రామసభల్లో భాగంగా మొదటి విడతగా ఈనెల 5న నల్లవారిపల్లి, నల్లచెర్వు, ఈనెల 6న కొత్తబ్రాహ్మణపల్లి, అప్పారెడ్డిపల్లి, కొల్కులపల్లి, బ్రాహ్మణపల్లి, కలకొండ, నాగిల్ల గ్రామాలలో అదేవిధంగా ఈనెల 7న నర్సంపల్లి, 8న కాట్రగానితాండ, అందుగుల, 9న అవురుపల్లి, జయరాంతాండ, దొడ్లవహాడ్, సుద్ధపల్లి, గిరికొత్తపల్లి, అంతంపేట, ఈనెల 10న కూత్యతాండ, 11న ఇర్విన్, పకీరతాండ, పల్లుతాండలలో గ్రామసభలు ఉంటాయని ఏపిఓ తెలిపారు. అదేవిధంగా మూడో విడతగా ఈనెల 12న సంద్రాల్ల గడ్డతాండ, చంద్రాయన్‌పల్లి, ఫిరోజ్‌నగర్, అన్నెబోయిన్‌పల్లి గ్రామాలలో, నాలుగో విడతగా ఈనెల 13న మాడ్గుల, నర్సాయపల్లి, 14న ఆర్కపల్లి, పల్లెతాండ, జర్పులతాండ, రాందుగ్యాల, గుడితాండ, కాశగూడెంలలో ఉపాధిహామి పనులపై సామాజిక తనిఖీ గ్రామసభలు ఉంటాయని, అదే విధంగా ఈనెల 15న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక ఉంటుందని ఏపిఓ నర్సింగ్ తెలిపారు.

# 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి




ఎల్ఆర్ఎస్‌పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పై పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో సోమవారం కమీషనర్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 31 వరకు ధరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వనియోగ దారులకు 25 శాతం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. అలాగే అనుమతి లేని లేఅవుట్లలో 10 శాతం రిజిస్ట్రేషన్ అయ్యి మిగతా వాటిని కూడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్ ఛార్జీలు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఎల్ఆర్ఎస్ పై ఎలాంటి సందేహాలు ఉన్న పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ మేనేజర్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు నివారణకు కృషి చేయాలి..


మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 3)ః

అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సీతారాం దూళిపాళ అన్నారు. ఆ మధ్య మణికొండ మున్సిపల్‌లోని తరుచు అగ్ని ప్రమాదాలు సంభవిస్తుండంతో అందుకు గానూ అగ్ని ప్రమాద నిరోదక వాహనాలు మున్సిపల్‌లోని ఏర్పాటుచేయాలని బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి నానాక్‌రాంగూడా పైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ఐఆర్‌డిఎ ఆఫీసు వెనుక గల సంబంధిత అధికారి డైరెక్టర్ జనరల్ ఫైర్ సర్వీస్ నాగిరెడ్డిని కలిసి మణికొండలో దాదాపు 2 లక్షల మంది పై చిలుకు జనాబా ఉన్నదని ఫైర్ సర్వీస్‌లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఫైర్ సర్వీస్ ఏర్పాటుచేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధన్‌రాజ్, ముఖ్యకార్యదర్శి గుట్టమీది నరేందర్, సినియర్ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, గౌరుకంటి విఠల్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, యాలల కిరణ్, కందాడ ప్రవీణ్, సుమనలిని, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మహమ్మద్, సుమన్, యాలల బెన్నీ, అశ్వక్ అలి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి...

● ఎమ్మెల్యే రాం మ్మోహన్ రెడ్డి


ఆలయ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం.

పరిగి,మేజర్ న్యూస్ (మార్చి 03)ః శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు హాజరైయ్యారు. నూతన కమిటీ ఛైర్మన్ గా చైర్మన్ పార్థసారధి పంతులు,పాలకవర్గం సభ్యులుగా గోపాల్,సురేఖ రెడ్డి,ఆలూరి నర్సింలు,పాండ్య అర్చకుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి మాట్లాడు తూ....మొదటగా ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఏర్పాటు చేయాలని ఆలోచన చేసిన మొట్టమొదటి వ్యక్తి నేనే అని 2014లోనే ఆలయ కమిటీ కోసం ఈవోను నియమించడం జరిగిందని ఆలయ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ఉంటే అది పారదర్శకంగా చేయకుండా అప్పటి ప్రభుత్వం తాత్కాలిక స్టే తీసుకురావడం జరిగిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలను మార్చి 9,10,11 మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, హిందూ బంధుమిత్రులందరూ కూడా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అభివృద్ధిలో భాగ్యస్వాములు కావాలని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. పరిగి పట్టణంలోని కిష్టమ్మ గుడి తండాలో ఉన్న కృష్ణుడి అభివృద్ధికి చేస్తానని, అదేవిధంగా కుల్కచర్ల మండలంలోని పాంబండ ఆలయ అభివృద్ధి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారికి 80 కోట్ల రూపాయలతో టెంపుల్ టూరిజం నిర్మించాలని ప్రణాళికను అందించడం జరిగింది తొందరలోనే మంజూరు కావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పూడూరు మండలంలోని దామగుండం 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన శివుడి ఆలయం ఉందని పరిగి నియోజకవర్గంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, వైఫ్ చైర్మన్ అయూబ్, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ పవర్,మల్లేష్,పాలాద్రి శ్రీనివాస్ గుప్తా,దండు అశోక్,చిన్న నరసింహులు,రాజ పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఆలయ కమిటీ పాలకవర్గాన్ని సన్మనిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ టి ఆర్ ఆర్.

# గుర్తు తెలియని వాహనం ఢీ...

● అడ్కిచెర్ల- పాషాపూర్ మార్గ మధ్యలో వ్యక్తి మృతి


మృతుడు జైసింగ్.

పెద్దేముల్, మేజర్న్యూస్(మార్చి 03): గుర్తు తెలియని వహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీధర్రెడ్డి తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల బాయిమీదితండాకు చెందిన జైసింగ్ (22) పెద్దేముల్ మండల పాషాపూర్ తండాకు చెందిన అమ్మాయితో ఓ ఏడాది క్రితం వివాహం జరిగింది. వారికి ఎలాంటి సంతానం లేదు. అదివారం సాయంత్రం భార్యను తీసుకరావడానికి జైసింగ్ బైక్ పై పాషాపూర్ వెళ్లాడు. అడ్కిచెర్ల -పాషాపూర్ మార్గ మధ్యలో కింద పడి తలకు తీవ్రగాయం అయింది.అది గమనించిన గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సమాచారం అందచేశారు. అప్పటికే జైసింగ్ మృతి చెందాడు.ఇంతకు జైసింగ్ బైక్ పై నుండి కింద పడి చనిపోయాడ ? ...లేక గుర్తు తెలియని వహ నం ఢీ కొట్టి చనిపోయాడ అన్న దానిపై పూర్తి విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి చాంధీబాయి పోలీసులకు పిర్యాదు చేసింది. చాంధీబాయ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ చేస్తామని ఎస్ఐ తెలియచేశారు.

# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్,మేజర్న్యూస్(మార్చి 03):అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన సంగయ్య గౌడ్ కు చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ పండ్ నుండి 90 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూరు మండల సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, ఐనెల్లి కాంగ్రెస్ నాయకులు హరీశ్వర్ రెడ్డి ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం.. అభినందనీయం...


సమావేశంలో మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు, ఎమ్మార్వో, ఎస్ఐ.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 03)ఃగ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు, ఎస్ఐ అన్వేష్ రెడ్డి, తహసిల్దార్ మురళీధర్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల ప్రాంగణంలో బిగ్ టీవీ మరియు మహావీర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బిగ్ టివి, మహావీర్ ఆస్పత్రి సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలు మరెన్నో నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. ఈ యొక్క క్యాంపుకు విశేష స్పందన లభించింది. కుల్కచర్ల మరియు మిగతా గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు మొత్తంలో 306 మంది తరలివచ్చి తమ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబ ర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ జానకి రామ్ చౌహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.


ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రహ్లాద్ రావు.

# కొల్తూర్లో బిస్మిల్లా హలీం షాప్ ప్రారంభం



శామీర్పేట, మేజర్ న్యూస్ (మార్చి 03)ః మూడు చింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా జగన్ గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆదిల్ ఏర్పాటు చేసిన బిస్మిల్లా హలీం షాప్ను ఆదివారం గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ ముస్లిం సోదరులకు విశేషమైన పండుగ అని, 41 రోజులు ఉపవాస దీక్షలు పాటించి భక్తి భావంతో ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొల్తూర్ గ్రామం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, జగన్ గుడా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి, నరసింహారెడ్డి, స్వామి, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన తహసిల్దార్ వెంకటేషం...



బషీరాబాద్,మేజర్ న్యూస్ (మార్చి 03)ః
బషీరాబాద్ మండలం పరిధిలోని మంతన్ గౌడ్ గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేశం,మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్లతో కలసి ప్రారంభించారు.తహసీల్దార్ వెంకటేశం ఆ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ కావడం విశేషం.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరిలో ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలు సీజ్...

# రూ.46,62,375 జరిమాన

● ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్లో లేదా మీ సేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలి

● జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మార్చి 03)ఃవికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీ సేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

# బీసీల రాజ్యాంగబద్ధ హక్కులకై పోరాటం

- బీసీలు సగం- బీసీలకు సగం వాటా
- బీసీ దళపతి డాక్టర్ అశోక్

మహేశ్వరం,మేజర్ న్యూస్ (మార్చి 3): బీసీల రాజ్యాంగబద్ధ హక్కులకై జరిపే పోరాటంలో ప్రతి బీసీ నడుం బిగించాలని బీసీ దళపతి డా పరికీపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. సోమవారం డాక్టర్ అశోక్ గత రెండు సంవత్సరాలుగా జన గణనలో కుల గణన చేపట్టాలని ప్రధానమంత్రి దివ్య సన్నిధికి కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం లోని కర్నాటి కాంప్లెక్స్‌లో తెలంగాణ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ కర్నాటి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డాక్టర్ అశోక్ రెండు సంవత్సరాలుగా ప్రధానమంత్రి కి జనగణలో బీసీ కాలం చేర్చాలని కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని చేపట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర ఎనిమిది రాష్ట్రాలను నిరంతరం తిరుగుతూ ఇప్పటివరకు సుమారు 30 లక్షల ఉత్తరాలను పంపించిన ఘనత నిజంగా అభినందనీయమని కర్నాటి మనోహర్ అన్నారు. భారతదేశంలోని ఆరు రాష్ట్రాలు ఇప్పటికే కులగనున చేపట్టాయని, ప్రతి రాష్ట్రం కులగనన చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జాతీయ ప్రభుత్వ కుల గణనలో బీసీ కాలం చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి



ర్యాలీ చేస్తున్న నాయకులు

రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావలసిన హక్కులు సెన్సెస్ లో బీసీ కాలం పెట్టడం వల్లనే సమకూరుతాయని ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ దళపతి– డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ హిందూ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వదేశీ పరికిపండ్ల, బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్, బీసీ మహాసభ రాష్ట్ర నాయకులు నరహరి, గోనె ఎల్లప్ప,పాతంగి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం..!

- పునరావృత దరఖాస్తులకు తావుండకూడదు
- అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03)ః మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, తద్వారా ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకునే పరిస్థితి రాకుండా చూడాలని అదనపు కలెక్టర్ డీ. విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన సమావేశంలో 100 వినతులు స్వీకరించగా, వాటిపై సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**ఫిర్యాదులకు తక్షణ స్పందన అవసరం**


ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి జవాబుదారీతనం అవసరమని, సంబంధిత శాఖలు చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి, అనవసరంగా పెండింగ్‌లో పెట్టకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ**


ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్‌రెడ్డి

ప్రజావాణి కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ డీ. విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవోస్ అధ్యక్షుడు వినోద్ కుమార్ జిల్లా మహిళ అధికారులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ఎల్ఆర్ఎస్ క్షేత్ర పరిశీలనపై కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03):
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఎల్ఆర్ఎస్ అప్లికేషన్‌ల క్షేత్ర స్థాయి పరిశీలన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అధికారులకు సూచించారు. సోమవారం ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీవో నెంబర్ 28 లో నియమ నిబంధనలు అధికారులకు, కార్పోరేషన్ పరిధిలోని వివిధ డవలపర్స్‌కు వివరించారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై 25 శాతం రాయితీ కల్పించార న్నారు. ఇది వరకే ఫీ ఇంటిమేషన్ లెటర్ వచ్చిన వారికి కూడా 25 శాతం రాయితీ ఇచ్చి మళ్లీ ఫీ ఇంటిమేషన్ లెటర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్పోరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో ప్రచారం, కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రొహిబిటెడ్ ల్యాండ్స్, వాటర్ బాడీస్‌కు 200 మీటర్లకు బయట ఉన్న వాటిని తక్షణమే గుర్తించి ఈ నెల 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు, వార్డు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశం వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు,ఆపరేటర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు, రిసోర్స్ పర్సన్లు, డెవలపర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

- కందుకూరులో మూడు పరీక్ష కేంద్రాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



కందుకూరు ప్రభుత్వ కళాశాల

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 03): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ భాషలకు సంబంధించిన భాషా పరీక్ష నిర్వహించనున్నారు.కందుకూరు మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 425 మంది, ద్వితీయ సంవత్సరం 390 మంది విద్యార్థులు, తెలంగాణ మోడల్ కళాశాల నేదునూరులో మొదటి సంవత్సరం 574 మంది,ద్వితీయ సంవత్సరం 410 విద్యార్థులు, కందుకూరు మండల కేంద్రంలోని విద్యామయి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 361 మంది, ద్వితీయ సంవత్సరం 306 మంది విద్యార్థులు మొదటి రోజు ప్రథమ సంవత్సరం, మరుసటి రోజు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రోటేషన్ పద్ధతో పరీక్షలు జరుగుతాయి. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. 8:30 గంటలకు పరీక్ష కేంద్రంలోని అనుమతిస్తారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలలోని స్మార్ట్ వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించేది లేదని ఇంటర్మీడియడ్ బోర్డు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాను

- ఎంపీ ఈటల రాజేందర్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 03)ః మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు ఎంపీని కలిసి టీయూడబ్ల్యూజే రాష్ట్ర, మేడ్చల్ జిల్లా డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను పార్లమెంటులో సైతం లేవనెత్తిన విషయాన్ని గుర్తు చేశారు. మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులందరితో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని ప్రకటించారు. ఈ సమావేశం ఏర్పాటుకు మేడ్చల్ జిల్లా బీజేపీ రూరల్ మాజీ అధ్యక్షుడు పి. విక్రం రెడ్డిని సమన్వయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, హరినాథ్, జిల్లా కమిటీ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, విజయ్, ఏవి శ్రీధర్ రావు, గంగరాజు, రాజుగల్ల భూపాల్, క్యాతం రవి, పల్ల మహేందర్ రెడ్డి, కూకుట్ల నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన కేసులో ఉన్న నింధితుడు అరెస్టు, రిమాండ్

- వివరాలు వెల్లడించిన తాండూరు డీఎస్పి బాలకృష్ణరెడ్డి


నింధితుడు ప్రవీన్‌కుమార్

తాండూరు మేజర్‌న్యూస్ (మార్చి 03)ః తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం హన్మపూర్ గ్రామానికి చెందిన పసుల ప్రవీన్‌కుమార్‌ను అరెస్టు చేసి సోమవారం నాడు రిమాండ్ చేసినట్లు తాండూరు డీఎస్పి బాలకృష్ణరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సూర్య విలేకరితో మాట్లాడుతూ.. మూడు రోజుల క్రితం ప్రవీన్‌కుమార్ తన భార్య అయిన కల్పనను వరకట్నం కోసం వేదించి హత్య చేసినట్లు గుర్తించారు. పోలీస్‌లు అన్ని కోనాలలో విచారణ జరిపి ప్రవీన్‌కుమార్‌ను అదుపులో తీసుకొని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. నింధితుడు ప్రవీన్ కుమార్‌ను తాండూరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి శివలీల ముందు హాజరు పర్చగా రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పి పేర్కొన్నారు. ప్రవీనకుమార్‌పై గతంలో పెద్దేముల్ మాజీ ఎంపిపి భర్త వీరప్ప హత్య చేసిన కేసులను మూడవ నింధితుడా ఉన్నట్లు తెలిపారు. నింధితున్ని చాకచక్యంగా పట్టుకున్న పోలీస్‌లను డీఎస్పి ప్రశంసించారు. ఈ కేసు డీఎస్పి పర్యవేక్షణలో తాండూరు రూరల్ సీఐ నాగేష్ ఆధ్వర్యంలో పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్


విద్యార్థినిని పరామర్శి చిగుళ్లపల్లి రమేష్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 03)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో టీచర్ వేదింపులు భరించలేక పదవ తరగతి విద్యార్థిని తబిత ఆత్మహత్య యత్నం చేసుకున్న విషయం తెలుసుకున్న వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ హాస్టల్‌కు చేరుకొని విద్యార్థినిని పరామర్శించారు. ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీశాడు.

# ప్రభుత్వ భూములపై రియల్ కన్ను

- భూనోన్ రైతులకైనా- నాయకులకు కాదా
- భూ సమస్యలను పరిష్కరించాలి
- చూసి చూడనట్లుగా అధికారులు


కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

పూడూర్ మేజర్ న్యూస్ (మార్చ్ 03)ః ప్రభుత్వ (అసైన్డ్) భూములలో అక్రమాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు రైతులు ఆరోపించారు. అసైన్డ్ భూములపై రియాల్టర్ల కన్ను పడిందంటే అంతే..! అధికారుల అండదండలతోనే రియల్ పనులు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి రైతులు భూ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు పలు మార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామ గేటు సమీపంలో సర్వే నంబర్ 124/3 లో గతంలో ఆర్టీవో కార్యాలయానికి 1.00 ఎకరం భూమిని కేటాయించారు. అదే సర్వే నంబర్లు మొత్తం 91 ఎకరాలు భూమి ఉంటే అది కాస్త 106 ఎకరాలకు పెరిగినట్లు స్థానికులు తెలిపారు. 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్సార్



పేదల కొరకు భూములు పంపిణీ చేశారని మిర్జాపూర్ మాజీ సర్పంచ్ కావాలి అంజయ్య తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం పేదలకు భూములు పంచలేదని అన్నారు. అసైన్డ్ భూములను ఆసరాగా చేసుకుని 2012లో చాలామంది రియల్ వ్యాపారులు ఉన్నతాధికారుల సహకారంతో ఫేక్ ఆర్మీ సర్టిఫికెట్లు సృష్టించి అసైన్డ్ భూములను కాజేస్తున్నారని అన్నారు. పేక్ ఆర్మి సర్టిఫికెట్లు తయారుచేసి పేదలపై బూములను కాజేస్తూ దౌర్జన్యాలకు దిగుతూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన చెందుతున్నారు. రైతుల భూములను సర్వే నంబర్ లోకేషన్ వేర్వేరుగా ఉన్నట్లు సర్వే అధికారులు సూచించడం ఏమిటని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే కొందరు రియల్ వ్యాపారులు తమ భూములను కబ్జా చేస్తున్నారని అధికారులకు విన్నవించిన చర్యలు లేవని అన్నారు. ఎలాగైనా భూములను స్వాధీనం చేసుకోవాలని దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో పేదల భూములు ఆక్రమణకు గురవుతున్నట్లు తెలిపారు. నాయకులు భూ సమస్యలను సృష్టించి భూములను కాజేస్తూన్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు పూడూరు మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో ఫేక్ ఆర్మీ సర్టిఫికెట్లతో ప్రభుత్వ భూమిని కొల్లగొడుతు సంపద చేసుకుంటున్నారని తెలిపారు. నిజమైన ఆర్మీ వాళ్ళను గుర్తించి,ఫేక్ ఆర్మీ సర్టిఫికెట్లతో భూ దండాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నతాధికారులను కోరారు. సాగు చేసుకోవడానికి ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములను రియాల్టర్ల శర నుండి కాపాడాలని కోరారు.

## వేగంగా సాగుతున్న స్వామి వారి అన్నదాన సత్ర నిర్మాణాల పనులు

- కోటి రూపాయలతో నిర్మాణాలు
- పనులు త్వరలో పూర్తి చేస్తాం : చెర్మన్ పటేల్ కిరణ్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (మా ర్చి 03)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధి గాంచి ఉన్న శ్రీ భావిగి బాద్రేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంతం లో నిర్మిస్తున్న దాసోహ మందిరం (అన్నా దాన సత్రం ) పనులు వేగంగా సాగుతున్నాయి ఆలయ కమిటీ చెర్మన్ పటేల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ కృషి మూలంగా సత్రం పనులు అతి వేగవాంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నే సోమవారం నాడు పటేల్ కిరణ్ పలువురితో కలిసి రెండవ సత్రం పనులను ప్రారంభం చేశారు. ఇక్కడి టెంపుల్‌లో దాతల విరాళలతో దాదాపుగా ఒక్క కోటి రూపాయలతో సత్రం పనుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే మొదటి ఫ్లార్ నిర్మాణం పూర్తి చేసి రెండవ ఫ్లార్ నిర్మాణంకు శ్రీకారం చుట్టారు అన్నదానం సత్రాలను మాత్రం లేటెస్ట్ మోడల్ లో నిర్మాణము చేస్తున్నారు. ఈ సందర్భంగా చెర్మన్ పటేల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వారి సోదరుడైన ఆర్‌బిఓఎల్ ప్యాక్టరీ అధినేత ఐన శ్రీనివాస్ రెడ్డి, ల సూచనలు, సహాయం సహకారలతో, దాతల అండతో నిర్మాణం పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ సత్రంతో పాటు మరో మూడు, నాలుగు, లక్షల రూపాయల ఖర్చుతో బసవన్న కట్ట దగ్గర బసవేశ్వరుని భవనంకు స్లాబ్ వేయడానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీర శైవ సమాజం ప్రతినిధులు రవికుమార్, భద్రన్న, సంపత్, శ్రవణ్, రాజా శేఖర్, వాలీ శ్రవణ్, తంబకు శేఖర్. తదితరులు పాల్గొన్నారు.



## గాజీపూర్‌లో చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి ...

- రూ.లక్ష 50వేల విరాళం అందచేసిన రోంపల్లి సంతోష్‌కుమార్
- సంతోష్‌కుమార్‌ను ఘనంగా సన్మానించిన గ్రామస్థులు


పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో పంతోష్‌కుమార్‌కు ఘనంగా సన్మానం చేస్తున్న గ్రామస్థులు.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 03):పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో 11వ శతాబ్ధం క్రితం స్వయం భూ వెలసిన చెన్న కేశవ స్వామి దేవాలయ పునర్‌నిర్మాణానికి సోమవారం తాండూరు పట్టణానికి చెందిన వ్యాపార వేత్త రోంపల్లి సంతోష్‌కుమార్ రూ.లక్ష 50వేల నగదును గుడి నిర్మాణాకికి అందచేశారు.ఆలయ నిర్మాణంకు అడగిన వెంటనే సంతోష్‌కుమార్ ముందుకు రావడం , గ్రాస్థులు కోరికి మేరకు నగదును అందచేయడంతో ఆయనకు గ్రామ పెద్దలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీయల్‌డీఏ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, లాల్‌రెడ్డి, సాయులు గౌడ్, మహిపాల్‌రెడ్డి, తడకల శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అవుసుల రవి , వడ్ల వీరేందర్ చారీ ,నాగార్జునరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బిచ్చన్న , సంఘమేశ్వర్,రవితో పాటు తదితరులు ఘనంగా సన్మాన చేశారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ గాజీపూర్‌లో వెళసిన పురాతన చెన్న కేశవ స్వామికి విరాళం అందచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి...

- డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్


సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేతలు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 03)ఃగిరిజన తండాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని దాస్య నాయక్ తండాలో ఉపాధి హామీ నిధుల ద్వారా రూ. 5లక్షల సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, గిరిజన జిల్లా నాయకులు రవీందర్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, వెంకటయ్య గౌడ్, నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్, మండల నాయకులు రాజు నాయక్, గూండా బాలకృష్ణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూల్ జోష్‌లో బీజేపీ నేత రమేష్ కుమార్ బర్త్ డే వేడుకలు

- పార్టీ నేతలు, మిత్రబృందంతో వేడుకలు


అన్నదానం చేస్తున్న రమేష్ దంపతులు

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 03)ః తాండూరు కు చెందిన బీజేపీ పార్టీ సీనియర్ నేత. రాష్ట్ర కార్య వర్గ సభ్యులైనఉప్పరి రమేష్ కుమార్ జన్మదినదిన వేడుకలను సోమవారం నాడు తాండూరు పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు రమేష్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆ పార్టీ శ్రేణులు, మిత్రుల ఆధ్వర్యంలో ఈ వేడుక లను ఘనంగా నిర్వహించారు ముందుగా తాండూరు పట్టణ సమీపంలో నీ హైదరాబాద్ రోడ్ మార్గంలో గల మాత శీసు అస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే రమేష్ కుమార్ దంపతులు దేవాలయాల దగ్గరకు వెళ్లి అభిషేకం చేశారు పలువురు రమేష్ కుమార్‌కు బర్త్ డే విషెస్ చెప్పి ఆయన చేత కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నేతలు మల్లేశం, బద్రు, బాలప్ప, పాండు, రామకృష్ణ. రాజు, ప్రకాష్. పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 03)ః మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి సోమవారం శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాల్లో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులతో మాట్లాడిన ఆయన, శాంతియుత వాతావరణంలో ఎలాంటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని, మల్లన్న కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో తాజా మాజీ జెడ్పిటిసి మహంకాళి అనిత లాలయ్య, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపిటిసి మహేందర్ యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, వంగ వెంకట్ రెడ్డి, బాబు, సొసైటీ డైరెక్టర్ భూమిరెడ్డి, మూడు చింతలపల్లి బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఇతర బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘాల ప్రతినిధులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 03)ః దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన చిన్నమల్లి హన్మయ్య అనారోగ్యంతో మరణించడం జరిగిం ది. మరణ వార్త తెలుసుకున్న గ్రామ పెద్దలు డి. జగత్ రెడ్డి, మానవత్వంతో అంత్యక్రియలకు తన వంతు సాయంగా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, చిన్నమల్లి అంజిలయ్య, కృష్ణయ్య, చంద్రయ్య, చిన్న మల్లి వెంకటయ్య,బి ఆర్ యస్ కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.